మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :139 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 16-10-2024 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## నేవీ రాడార్ సెంటర్‌కు

# కేంద్రమంత్రి రాజ్‌నాథ్ శంకుస్థాపన..



**నమస్తే హైదరాబాద్ :** భారత నేవీకి చెందిన %ూఖీ% కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్ రాడార్ సెంటర్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్, తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు, ఎంపీలు, పలువురు నేవీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీపబోమని.. రాడార్ స్టేషన్ నిర్మాణంలో నేవీకి పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. రాడార్ స్టేషన్ నిర్మాణంతో ఎవరికీ నష్టం లేదన్నారు. నేవీ రాడార్ స్టేషన్ దేశానికి ఎంతో ప్రయోజనకరమని.. కమ్యూనికేషన్ వ్యవస్థ మరింత బలంగా మారుతుందని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదన్నారు.

దామగుండం వివాదంపై స్పందించిన సీఎం రేవంత్

పర్యావరణానికి వ్యతిరేకమంటూ దామగుండంలో నేవీ రాడార్ సెంటర్‌ను బీఆర్ఎస్ సహా పలు సంఘాలు వ్యతిరేకిస్తుండటంతో.. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పందించారు. దేశ రక్షణ విషయంలో రాజీపడబోమన్నారు సీఎం రేవంత్. దేశ రక్షణ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా ఉందని.. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరో ముందడుగని తెలిపారు. దామగుండంపై చాలా మంది వివాదాలు చేయాలని చూశారన్న సీఎం రేవంత్.. రాడార్ స్టేషన్ నిర్మాణంతో ఎవరికీ నష్టం లేదన్నారు. తమిళనాడులో 34 ఏళ్లుగా రాడార్ స్టేషన్ ఉన్నా ఎలాంటి నష్టం జరగలేదని గుర్తు చేశారు. ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

నేవీ రాడార్ స్టేషన్ దేశానికి ఎంతో ప్రయోజనకరం– రాజ్‌నాథ్ ఈ ప్రాజెక్ట్ మన దేశానికి అత్యంత ఉపయోగకరమైనదన్నారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేశం భద్రత వేరు.. రాజకీయాలు వేరు అని స్పష్టం చేశారు. దేశ భద్రత కోసం ఈ రకమైన స్టేషన్లు అత్యంత ముఖ్యమైనవని రాజ్‌నాథ్ తెలిపారు.రాడార్ స్టేషన్ నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమి ఈ నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణానికి అటవీ శాఖకు చెందిన 2,900 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు ఆరు నెలల క్రితమే అప్పగించింది. కొత్త వీఎల్ఎఫ్ కేంద్రాన్ని 2027 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# 'దివ్యాంగులకు ప్రత్యేక జాబ్ పోర్టల్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, అక్టోబర్ 15: తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. సోమవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పది మందికి మహిళా సంక్షేమ శాఖలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. వికలాంగులకు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఇతర అభ్యర్థులతో పోటీ పడాలంటే వారు మరింత పోరాడాల్సి ఉంటుందని అన్నారు. వైకల్యం మన చేతుల్లో లేదు. పోషకాహార లోపం వ్యక్తులను వికలాంగులను చేస్తుంది. అలాంటి వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది. ప్రైవేటు ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల కోసం దివ్యాంగ అభ్యర్థులు ఆయా సంస్థల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకునేలా జాబ్‌పోర్టల్‌ను అందుబాటులో తెచ్చామన్నారు.ప్రైవేట్ యాజమాన్యాలు కూడా వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని ఆమె అన్నారు.

2లో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో దామగుండం..



**నమస్తే హైదరాబాద్ :** భారత నావికాదళం 14 ఏళ్ల ప్రయత్నాలు ఫలించబోతున్నాయి. ఇవాళ (అక్టోబర్ 15) వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ స్టేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్? సమక్షంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేయనున్నారు. అయితే, నావీ రంగంలో రాడార్ స్టేషన్ ఏర్పాటుకి అనువైన ప్రాంతం సముద్ర తీరం. ఆ ఛాన్సే లేని తెలంగాణలో రాడార్ స్టేషన్ ఏర్పాటు కాబోతుండటంతో ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అటవీ సంపద అంతరించిపోయి, మూసీ నది మనుగడ ప్రశ్నార్థకం కానుందని విపక్షాలు మండిపడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో దామగుండం.. అగ్ని గుండంలా మారబోతుందా..? మూసీ అంతర్ధానం అవుతుందన్న వాదనలో నిజమెంత? అన్నదీ హాట్‌టాపిక్‌గా మారింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో తెలంగాణలో రాజకీయ వేడి మరింత రాజుకుంది. నేవీ రాడార్ స్టేషన్ పై కేటీఆర్ చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. మూసీ నది కోసం ముఖ్యమంత్రి కరువు శాసనం రాస్తుండగా, మరోవైపు సుందరీకరణ ప్రాజెక్ట్‌ను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. పదేళ్లుగా తమపై ఒత్తిడి తెచ్చిన రాడార్ స్టేషన్ నిర్మాణానికి తాము అనుమతిని నిరాకరించామని ఆయన పేర్కొన్నారు. ఇది చూడగానే ముఖ్యమంత్రి కార్యాలయం ధీటుగా స్పందించింది. సీఎంఓ ఒక ప్రకటన విడుదల చేస్తూ, కేసీఆర్ ప్రభుత్వం గతంలో ఈ ప్రాజెక్ట్‌కు తుది ఆమోదం తెలిపిందని గుర్తుచేసింది. 1980 అటవీ సంరక్షణ చట్టం సెక్షన్–2 ప్రకారం, విశాఖపట్నంలోని ఈస్టర్న్ నేవల్ కమాండ్ ప్రధాన కార్యాలయానికి అనుకూలంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఆమోదం ఇచ్చింది అని ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. గతంలో బీఆర్ఎస్ అనుమతినిచ్చిన ప్రాజెక్టును ఇప్పుడు కేటీఆర్ వ్యతిరేకిస్తుండటం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.దేశ భద్రతకు సంబంధించి ప్రాజెక్టులను వ్యతిరేకించడం, రాజకీయ ప్రేరేపింతంగా వ్యవహరించడం కేటీఆర్ అసలు స్వరూపాన్ని చూపిస్తుంది అని పేర్కొంది.

# రాబడులు ఎలా పెంచాలి..?



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వసూళ్ల పెంపుపై దృష్టి సారించింది. వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్లు, రవాణా వంటి అన్ని శాఖల నుండి లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయం అందాలన్నదే లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, సిస్టమ్‌లో ఉన్న లోపాలను సరిచేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, మంగళవారం(అక్టోబర్ 15) నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రోజూ ఒకో శాఖను సమీక్షించనున్నారు.గత వారం, ఆదాయం బడ్జెట్‌కి తగ్గట్లుగా రాకపోవడం, కొన్ని రంగాల్లో తగ్గడం వంటి సమస్యలను పరిగణనలోకి తీసుకొని సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఆ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితోపాటు ఆర్థిక, వాణిజ్య పన్నులు, స్టాంప్స్ %ు% రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్ వంటి కీలక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆర్థిక శాఖ నివేదిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ వసూళు లక్ష్యాల కంటే 20% తగ్గాయని తేలింది. రాబోయే ఆరు నెలల్లో లక్ష్యాలను చేరుకోవడానికి మరియు మొదటి ఆరు నెలల్లో వచ్చిన తగ్గుదలని భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇతర రాష్ట్రాలలో రెవెన్యూ వసూళ్లు ఎలా పెరిగాయి? వాటికి కారణాలేమిటి? అక్కడ అమలు చేసిన సంస్కరణలు ఏంటి? కేంద్ర ప్రభుత్వం పన్నుల వసూళ్లను పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకుంది? వంటి విషయాలను సమగ్రమైన అధ్యయనం చేయాలని, అవసరమైతే కొంతమంది అధికారులను ఆయా రాష్ట్రాలకు పంపించాలని సీఎం సూచించారు. పన్నుల వసూళ్లపై నిరంతర పర్యవేక్షణ, ఆడిట్‌లు, తనిఖీలు, అప్పీల కేసుల పరిష్కారంపై నివేదికలు సమర్పించాలని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంబంధిత శాఖలు కార్యాచరణలో నిమగ్నమయ్యాయి. ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల సమాచారం ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాఖల వారీగా సమీక్షల అనంతరం కొన్ని సంస్కరణలు తీసుకురావచ్చని తెలుస్తోంది.

# వయనాడ్ నుంచి ప్రియాంక పోటీ



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ, అక్టోబరు 15: వయనాడ్ లోక్‌సభ సీటుకు ప్రియాంకాగాంధీ పోటీ చేస్తారని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను మంగళవారం ప్రకటించిన ఎన్నికల కమిషన్, వయనాడ్ లోక్‌సభ సీటుతో పాటు 47 అసెంబ్లీ స్థానాలకు నవంబరు 13న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఆ వెంటనే వయనాడ్ సీటుకు ప్రియాంక అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ ప్రకటన చేసింది. రాహుల్‌గాంధీ వయనాడ్(కేరళ)

2లో

# గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, అక్టోబర్ 15: గ్రూప్ –1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది.గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో

2లో

# ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా పశు వైద్య %డ% పశుసంవర్ధక శాఖ అధికారి



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 15) మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మంగళవారం పశువులలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ మరియు ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని జిల్లా పశు వైద్య %డ% పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి.శ్రీనివాసరావు ప్రారంభించారు . అనంతరం వారు మాట్లడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 109 తెల్లా పశువులకు మరియు 68 నల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది. 20 చూడి



పరీక్షలు, 42 అనారోగ్య బారిన పడిన పశువులకు చికిత్స చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించడం జరిగింది. గాలికుంటు వ్యాధి పికరోనా వీరిడే ఫ్యామిలీ కి చెందిన %ూ ,ూ ,ఎ,ాూ1,ాూ2 ,ూూ×ూ% వైరస్ స్ట్రైన్స్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ముఖ్యంగా గాలికుంటు వ్యాధి అనేది గిట్టలు ఉన్న జంతువులలో వస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువు కలుషితం చేసిన మేత, త్రాగునీరు ద్వారా మరియు గాలి ద్వారా ఇతర పశువులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు మరియు గిట్టల మధ్యన పుండ్లు కావడం, పశువులు కుంటడం ,పశువు మేత మేయకపోవడం ,పశువు నోటి నుండి చొంగ కారడం మరియు పశువు బరువు తగ్గడం ,పాడి పశువులలో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గడం, చూడి పశువులు

ఈడుసుకుపోవడం, పశువులు ఎదకు రాకపోవడం, సంవత్సరంలోపు వయసు ఉన్న పశువులలో మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నాయని,ఈ వ్యాధి సోకిన పశువులు చికిత్స చేసిన తర్వాత 10 నుండి 15 రోజులకు వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుంది. పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే ఇండియన్ ఇమ్యూలాజికల్ వారి రక్ష ట్రైవాలేంట్ %ఖీవీణ% వ్యాక్సిన్ ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి 4నెలల పైబడిన ప్రతి పశువుకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలి.ప్రతి నాలుగు నెలల వయసు దాటిన తెల్లటి మరియు నల్లటి పశువులకు ఈ వ్యాధి రాకుండ నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు బి వెంకన్న, తుంగతుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ బి.రవి ప్రసాద్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి , అర్వపల్లి పశు వైద్యాధికారి డా. బి అర్జున్ ,పసునూరు జేవివో వై నాగరాజు, ఫణిగిరి ఎల్ ఎస్ ఏ టి మురళి , గోపాలమిత్ర లింగమల్లు, రైతులు మెట్టు సోమయ్య, గంట హరీష్, ఎలమకంటి యాదగిరి, నక్క సోమ నరసయ్య, ఆకుల సాయిలు, ఆకుల నాగయ్య ,సట్టు నాగయ్య, వెంపటి రామచంద్రు ,గంట రాములు, కమ్మల భద్రయ్య ,బత్తుల భద్రయ్య ,కత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి జైపాల్ రెడ్డి ని గెలిపించాలి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 15: పి ఆర్ టి యు టి ఎస్ అధికారిక అభ్యర్థి శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జు భాస్కర్ కోరారు.మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంగతుర్తి యందు నల్గొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. ఐకమత్యంతో బాధ్యతగా పనిచేస్తూ పింగిలి జైపాల్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జాటోత్ రాజన్న, అసాన బాధ చంద్రశేఖర్ ,గోపగాని ఉపేందర్, జిల్లా బాధ్యులు శ్రీరాములు సీనియర్ నాయకులు సుందరి శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు సుధీర్ రెడ్డి , చంద్రశేఖర్, రఘుపతి, అదే విధంగా తుంగతుర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సహదేవ్, కొండగడుపుల యాకయ్య, కృష్ణవేణి, రాజు , నవీన్ ప్రసాద్, రవికుమార్ బాబు సునీత ,ఇంతియాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాలతో కాల్వ కోసం కదలిన రైతు బృందం ...

## అవసరమైతే సొంత నిధులతో కాల్వ పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ.........

## రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్ ఆధ్వర్యంలో పరిశీలన.......



నమస్తే హైదరాబాద్ : రాజపేట మండలానికి 15వ ప్యాకేజీ ద్వారా సాగునీరు అందించే కాల్వలను మూడు నెలల్లో పూర్తి చేయిస్తానని, అవసరమైతే సొంత నిధులు వెచ్చించనున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెప్పడంతోపాటు కాల్వల పరిశీలన కోసం ఐబీ అధికారులను మంగళవారం పంపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించే కాల్వల నిర్వహణ కోసం మంగళవారం రైతాంగం ప్రత్యేక బృందంగా ఏర్పడి పరిశీలన చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 15వ ప్యాకేజీ పరిశీలన చేసేందుకు రైతాంగం వెళ్లాలని గౌటే లక్ష్మణ్ ద్వారా తెలియజేయడంతో రాజపేట మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాజాపేట పుట్టగూడెం పాముకుంట కుర్రారం నర్సాపురం తదితర గ్రామాల రైతులు 15వ ప్యాకేజీ కాల్వ ఏర్పాటు కోసం సుమారు ఐదు గంటల పాటు కాలినడకన వెళ్లి పరిశీలించారు. జగదేవపూర్ నుండి మదనదుర్గమ్మ వెనుక భాగం ద్వారా 11 కిలోమీటర్లు కాల్వ నిర్మాణం జరగాల్సి ఉండగా 5 కిలోమీటర్ పాటు కాల్వను తవ్వి వదిలివేశారు. సంబంధిత ఐ.బి. డీ.ఈ. రూప్ల నాయక్ ఆధ్వర్యంలో ముగ్గురు ఏ. ఈ.లు పలువురు సబ్ ఇంజనీర్ల బృందం రైతంగం వెంట 15వ ప్యాకేజీ కాల్వ పరిశీలన చేశారు. పూర్తి పది కిలోమీటర్లు కాలువను తవ్వడంతో అట్టి కాల్వ ద్వారా రాజపేట మండలంలోని అనేక గ్రామాలకు తాగునీటితోపాటు గొలుసు కట్టు చెరువుల ద్వారా సాగునీరు రానున్నందని, భూగర్భ జలాలు పెరగనున్నాయని రైతులు చెప్పారు. మూడు నెలల్లో కాల్వ పూర్తి చేయవచ్చునని దీంతో మండలానికి ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు శాశ్వత నీటి సమస్య పరిష్కారం తీరనుందని రైతులు చెప్పారు. పూర్తి నివేదికను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు అందించనున్నట్లు గౌటి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌటే లక్ష్మణ్, కాకర్ల ఉపేందర్, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, రంగ నరేష్, రాంజీ, ఎర్ర గోకుల జస్వంత్, అంకతి వెంకటేశం, అంకతి రమేష్, కుమ్మరి పుల్లయ్య, రాంజీ నాయక్, దిడ్డి సత్యనారాయణ, ఎర్రగుంట సునీల్, నర్సింలు, బూత్కూరు నర్సిరెడ్డి, అంకతి బాలయ్య పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. అవసరమైతే సొంత నిధులు వెచ్చించి కాల్వల ద్వారా రాజపేట మండలానికి, గొలుసు కట్టు చెరువులకు నీరు అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక



దేవరప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు,దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దశరథ నిర్వహించారు ఇందిరమ్మ ఇండ్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు ఇండ్ల కమిటీ సభ్యులుగా వీరరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఓసి రాంపల్లి పరమేష్ బీసీ మేడ అంజయ్య ఎస్సీ అనగానీ మౌనిక బీసీ మంగ ఉజ్వల బీసీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజమైన లబ్ధిదారులను పేద,బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎన్నుకున్న సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగ దశరథ. జిల్లా జైంట్ సెక్రెటరీ ముసి గుంపులనరేష్. మరియు, ఫైమ్మెన్ కమిటి ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు



నమస్తే హైదరాబాద్ : భారత మాజీ రాష్ట్రపతి మరియు ఇస్రో మాజీ శాస్త్రవేత్త ఏపీజె అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల యందు జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఆయన దేశానికి ఎనలేని సేవలు చేశారని, ఆయన జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తుందని, ఆయన నీరాడంబరం జీవితం, నీతి నిజాయితీ ప్రపంచానికి ఎంతో ఆదర్శనీయమము అని పాఠశాల గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి బషీర్ అహ్మద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొన్నారు.

# సార్ నాకు సహాయం చేయండి. నా భర్త అడివిలో తప్పి పోయారు.



నమస్తే హైదరాబాద్ : నా భర్త అడివిలో తప్పి పోయారనీ నిమ్మల లక్ష్మమ్మ అధికారులకు మొర పోటుకుంది. 19 రోజుల క్రితం నా భర్త నిమ్మల శంకర్ ఎర్ర పెంట గ్రామం నుంచి అడవిలోకి వెళ్ళి తిరిగి రాలేదు. అధికారులూ ఎంత వెతికినా దొరకలేదు. నాకు 5 మంది పిల్లలు. కలరు నా భర్త మరియ నాకు మాత్రమే రేషన్ బియ్యం వస్తున్నాయి. మా పిల్లలకు బియ్యం రావడం లేదు. కనుక కుటుంబానికి పెద్ద దిక్కు ఉన్న నా భర్త తప్పి పోయారు. నా యందు దయావుంచి నా కుటుంబానికి అర్థిక సహాయం అధించి ఆదుకోవాలని నిమ్మల లక్ష్మమ్మ కోరారు.

# సినిమా



## నా సినిమాను మీ భుజాల పై మోసారు..



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన లేటెస్ట్ మూవీ దేవర. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా అంచనాలను మించి విజయాలను అందుకుంది. దేవర సినిమాను రెండు పార్ట్స్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 27న దేవర పార్ట్ 1 ను విడుదల చేశారు. ఇక దేవర సినిమాలో ఎన్టీఆర్ కు జోడీగా బాలీవుడ్ హాట్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించింది. అలాగే ఈ సినిమాలో విలన్ గా సైఫ్ అలీ ఖాన్ నటించాడు. ఇప్పటికే ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడంతో పాటు కలెక్షన్స్ కూడా భారీగానే రాబట్టింది. ఇప్పటికే రూ. 500కోట్లకు పైగా వసూల్ చేసింది ఈ మూవీ. ఇక దేవర సినిమాను ఇంత పెద్ద సక్సెస్ చేసిన అభిమానులకు ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ లేఖను సోషల్ మీడియాలో షేర్ చేశారు.దేవర పార్ట్ 1కి అందుతున్న అద్భుతమైన స్పందనకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.ఈ సినిమా ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంటుంది. " అలాగే ఈ సినిమాలో నటించిన నా సహ నటులైన సైఫ్ అలీ ఖాన్ సర్, జాన్వీ, ప్రకాష్ రాజ్ గారు, శ్రీకాంత్ గారు మరియు ఇతర నటీనటులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. వారు తమ పాత్రలకు ప్రాణం పోసి, మా కథకు జీవం ఇచ్చారు. నా దర్శకుడు కొరటాల శివకి ధన్యవాదాలు. ఈ కథను సృష్టించిన ఆయన దిశానిర్దేశంతోనే ఈ ప్రాజెక్ట్ విజయవంతమైంది. అనిరుధ్ అద్భుతమైన సంగీతం, రత్నవేలు సర్ సినిమాటోగ్రఫి, సాబూ సార్ ప్రొడక్షన్ డిజైన్, యుగంధర్ గారు వీఎఫ్ ఎక్స్, శ్రీకర్ ప్రసాద్ గారు ఎడిటింగ్ తో ఈ చిత్రాన్ని అద్దుతంగా మలిచినందుకు ధన్యవాదాలు.మా సినిమాను విజయవంతంగా ప్రదర్శించిన పంపిణీదారులు మరియు థియేటర్ ప్రదర్శకులకు ధన్యవాదాలు. నా సినీ పరిశ్రమ మిత్రులకు వారు అందించిన ప్రేమకు ధన్యవాదాలు. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న మీడియాకు మా సినిమాను విశేషంగా ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు. మా నిర్మాతలు సుధాకర్ మిక్కిలినేని గారు మరియు హరికృష్ణ కొసరాజు గారికి ఈ ప్రాజెక్టు ను విజయవంతంగా రూపొందించినందుకు ధన్యవాదాలుప్రపంచ నలుమూలల ఇంతటి ఆదరణ చూపిస్తున్న ప్రేక్షక దేవుళ్లకు నా ధన్యవాదాలు. నా కుటుంబ సభ్యులైన అభిమానులందరికీ, గత నెల రోజులుగా దేవర చిత్రాన్ని ఒక పండుగలా జరుపుకుంటున్నందుకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీరు చూపించే ప్రేమ అభిమానమే నన్ను ఈ స్థాయికి చేర్చింది. మీరు ఎల్లప్పుడు గర్వపడే చిత్రాలు చేస్తూనే ఉండడానికి నా ఆయశక్తులా ప్రయత్నిస్తాను. దేవర పార్ట్ 1ః చిత్రాన్ని మీ భుజాలపై మోసి ఇంతటి ఘన విజయవంతంగా మారినందుకు కృతజ్ఞతలు అని ఎన్టీఆర్ తన లేఖలో రాసుకొచ్చారు.



# పసుపు కలిపిన పాలు వీరికి విషంతో సమానం..



సాధారణ పాల కంటే పసుపు పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అందుకే జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులకు పసుపు పాలు మంచిదని వైద్యులు చెబుతుంటారు. దీంతో చాలా మంది ప్రతిరోజూ పసుపు పాలు తాగడం తమ దిన చర్యలో భాగంగా అలవాటు చేసుకుంటున్నారు. ఇలా రోజుకొక్క గ్లాసుడు పాలు తాగితే మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. పసుపులోని 'కుర్కుమిన్' కంటెంట్ మన శరీరంలోని రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కాబట్టి సీజన్ మారుతున్నప్పుడు, అంటే వేసవి నుంచి వర్షాకాలం, వర్షాకాలం నుంచి శీతాకాలం మారేటప్పుడు పసుపును పాలలో కలిపి తాగడం వల్ల జలుబు, దగ్గు, కఫం, జ్వరం నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే పసుపు కలిపిన పాలు ఆరోగ్యానికి మేలే కాదు కీడు కూడా తలపెడతాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలున్న వారు పసుపు పాలు తాగకూడదు. ఎవరు తినకూడదు? ఎందుకు? వంటి పూర్తి సమాచారం మీ కోసం..పసుపు పాలు ఆరోగ్యానికి వరం అయినప్పటికీ, వీటిని ఎక్కువగా తాగడం వల్ల కొందరి ఆరోగ్యంపై సానుకూల ప్రభావం కంటే ప్రతికూల ప్రభావం అధికంగా ఉంటుంది.

గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం వంటి కడుపు సంబంధిత సమస్యలు ఉన్నవారికి పసుపు పాలు మంచిది కాదు. ఎందుకంటే ఇందులోని పదార్థాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి.

మధుమేహం వంటి సైలెంట్ కిల్లర్ వ్యాధులతో బాధపడేవారు వైద్యులను సంప్రదించకుండా పసుపు పాలను నేరుగా తాగకూడదు.

తరచుగా తక్కువ రక్తపోటు సమస్యలతో బాధపడేవారికి పసుపు పాలు చాలా హానికరం. ఎందుకంటే ఇది రక్తపోటును మరింత తగ్గిస్తుంది.

కొందరికి పాలతో అలర్జీ ఉంటుంది. ఇటువంటి వారు పసుపు పాలను తాగకుండా ఉండటం మంచిది.

వర్షాకాలంలో లేదా చలికాలంలో పసుపు పాలు ఎక్కువగా తీసుకోకూడదు. ఆయుర్వేదం ప్రకారం.. పసుపు పాలను పరిమితి మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అప్పుడు ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించబడింది. ఏదైనా సరే పరిమితికి మించి తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది.

# ఈ సమయంలో బంగారం కొనొచ్చా?



గోల్డ్ రన్ కొనసాగుతోంది. రోజురోజుకీ రేటు ఆకాశాన్ని దాటిపోతోంది. బంగారం కొనాలంటేనే ఆందోళన చెందే పరిస్థితిని కల్పిస్తోంది. అయినప్పటికీ దానికి డిమాండ్ తగ్గదు. ఎందుకంటే మన దేశంలో ప్రతి ఒక్క కుటుంబానికి బంగారంతో అంత అవినావాభావ సంబంధం ఉంటుంది. ఏ శుభకార్యమైనా బంగారం లేకుండా జరగదు. అందుకే నిరంతరం దాని ధరలు పెరుగుతూనే ఉంటున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం పది గ్రాముల బంగారం ధర రూ. 78,700కి చేరి ఆల్ టైమ్ హైని అందుకుంది. ఈ ధర దసరాకు ముందు రోజు రూ.78,500 వద్ద ముగిసింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం రూ. 600 పెరిగి 10 గ్రాములకు రూ. 78,300గా ఉన్న దాని ఆల్‌టైమ్ హై లెవెల్‌ను తిరిగి పొందింది. అంతకుముందు అక్టోబర్ 7న 10 గ్రాముల బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.78,700కి చేరింది. మరో వైపు పారిశ్రామిక డిమాండ్‌తో కిలో వెండి రూ.500 పెరిగి రూ.93,500కి చేరుకుంది. పండుగకు ముందు ముగింపులో కిలో రూ.93,000 వద్ద ముగిసింది. విదేశాల్లో బంగారానికి బలహీనమైన ధోరణి ఉన్నప్పటికీ, దేశీయ మార్కెట్లో బాగా లాభపడింది. అందుకు ప్రధాన కారణం ఆభరణాలకు డిమాండ్ పెరగడమేనని వ్యాపారులు చెబుతున్నారు. మరి అలాంటి పరిస్థితుల్లో ధన త్రయోదశికి బంగారం కొనుగోలు చేయొచ్చు. ఆల్ టైం హై గా ఉన్న సమయంలో బంగరం కొంటే మేలు జరుగుతుందా? తెలుసుకుందాం రండి.బంగారం కొనుగోలు చేస్తున్నారా?

మీ పెట్టుబడి లక్ష్యాలు, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను బట్టి బంగారం కొనుగోలు మంచి ఆప్షన్ కావచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గింపు అంచనాల కారణంగా బంగారం ధరలు బలంగానే ఉన్నాయి. బంగారం సంప్రదాయకంగా ద్రవ్యోల్బణం, ఆర్థిక అనిశ్చితికి వ్యతిరేకంగా రక్షణగా పరిగణిస్తారు. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళు కొనసాగడం, సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లను సర్దుబాటు చేయడం వంటి చర్యల నుంచి బంగారం మీ పోర్ట్‌ఫోలియోను రక్షించగలగుతుంది.

పండుగల సమయంలో..

భారతదేశంలో నవరాత్రి, దీపావళి వంటి పండుగ సీజన్లలో బంగారానికి, ముఖ్యంగా ఆభరణాలకు అధిక డిమాండ్ కనిపిస్తుంది. ఈ సీజనల్ స్పైక్ ధరలను పెంచవచ్చు. మీరు దీర్ఘకాలానికి బంగారాన్ని పరిగణనలోకి తీసుకుంటే, శుభ దినాలలో కొనుగోలు చేయడం ఒక వ్యూహాత్మక చర్య కావచ్చు. అయితే ఎల్లప్పుడూ ధరల హెచ్చుతగ్గులను పర్యవేక్షించాలి.. లిక్విడిటీ కోసం డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్‌ల వంటి ఎంపికలతో విభిన్నతను పరిగణించాలి. నిపుణులు చెబుతున్న దాని ప్రకారం అక్షయ తృతీయ నాటికి బంగారం ధర రూ. 84,000చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. వచ్చే ఆరు నెలల పాటు బంగారం తన రన్ ను కొనసాగిస్తుందని వివరిస్తున్నారు.

# న్యూజిలాండ్ భారత్ టెస్ట్ సిరీస్..



అక్టోబరు 16 నుంచి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో న్యూజిలాండ్‌తో భారత్‌తో తొలి టెస్టు జరగనుంది. కీలక సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ ఈ సిరీస్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయిస్తుందని జోస్యం చెప్పాడు. టెస్టు సిరీస్‌లో శ్రీలంక 2-0 తేడాతో విజయం సాధించడంతో న్యూజిలాండ్ సిరీస్ ఓటమి నుంచి బయటపడింది. 2012లో బెంగుళూరులో భారత్, న్యూజిలాండ్ చివరిసారిగా టెస్ట్ మ్యాచ్ ఆడాయి. 12 ఏళ్ల తర్వాత ఇరు జట్లు టెస్టుల్లో ఐకానిక్ స్టేడియంను అలంకరించాయి. బెంగళూరులో జరిగిన చివరి షోడౌన్‌లో, భారత్ ఐదు వికెట్ల తేడాతో ఫిక్చర్ గెలిచి సిరీస్‌ను వైట్‌వాష్ చేసింది. ఇటీవల శ్రీలంకపై కివీస్ పోరాటం భారత్ భయాందోళనలను తట్టుకునే అవకాశం లేదని హాగ్ జోస్యం చెప్పాడు. 'శ్రీలంకలో న్యూజిలాండ్ ఆడిన తీరు, స్పిన్‌కు వ్యతిరేకంగా బ్యాటింగ్ చేయడం ద్వారా వారు తమ లోపాలను చక్కదిద్దగలరని నేను భావించడం లేదు. ఇక్కడే భారత్ టెస్టు సిరీస్‌ను సులభంగా చేజిక్కించుకోబోతోంది" అని హాగ్ అన్నాడు.న్యూజిలాండ్ పేస్ బౌలింగ్ యూనిట్‌లో అనుభవం లేకపోవడంతో టిమ్ సౌథీ మాత్రమే గ్రేహెడ్‌తో పోటీలోకి దిగుతుంది. శ్రీలంకపై విలియం ఆకట్టుకున్నాడు కానీ తన పూర్తి ఆటను బయటపెట్టడం లేదని హాగ్ అభిప్రాయపడ్డాడు. మరోవైపు, వారి మరో పేస్ ఎంపిక బెన్ సియర్స్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు, జాకబ్ డఫీని జట్టులోకి తీసుకున్నారు" అని హాగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..